


# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక








సంపుటి: 3 సంచిక: 284 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు శుక్రవారం, 07 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 284 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR FRIDAY, 07 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI


# పెట్టుబడుల ఆకర్షణకు కొత్త పీపీపీ విధానం

**వయబులిటీ గ్యాప్ ఫండ్‌తో పాటు వడ్డీలేని రుణాలుకొత్తగా బ్రిడ్జి ఫండ్ ఏర్పాటు**

**సులభతర వాణిజ్యానికి కొత్త చట్టం**

**దిశ 2019 బిల్లు ఉపసంహరణ**

**ఫుట్‌పాత్‌ల రక్షణకు కొత్త విధానం**

**రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయాలు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యానికి కొత్త విధానం తీసుకొస్తున్నారు. భారీ ఎత్తున పెట్టుబడుల సమీకరణ, పీపీపీ ప్రాజెక్టుల సత్వర అమలు, ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం కొత్త విధానం ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రిమండలి గురువారం ఆమోదం తెలియజేసింది. వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌తో పాటు కొన్ని ప్రాజెక్టులకు వడ్డీలేని రుణాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ అంశాలను కొత్త విధానంలో పొందుపరిచారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సమావేశమైన మంత్రిమండలి వివిధ నిర్ణయాలు తీసుకుంది. సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆ వివరాలను విలేకర్లకు తెలిపారు.రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో భారీ పెట్టుబడులు ఆకర్షించేందుకు కొత్త పీపీపీ విధానం తీసుకొస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో 1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సాకారమవుతున్నాయి. కొన్నింటి వల్ల ప్రస్తుతం లాభాలు రాకున్నా భవిష్యత్తులో ప్రయోజనాలు దక్కుతాయి. అలాంటివాటికి ప్రభుత్వం వయబులిటీ గ్యాప్ ఫండ్ సమకూరుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే రూ.1,500 కోట్లు కేటాయించింది. ఇప్పుడు దీనికి అదనంగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కొత్త విధానంలో సంకల్పించారు. ఇందుకోసం ప్రత్యేక బ్రిడ్జ్‌ఫండ్ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.




## తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

**కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు**

**జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు




## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ**

**తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు**

**జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం**

**జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు**

నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు.




## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.



## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

**రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ:ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.




## రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

**వేగంగా కారు డివైదర్‌నుఢీకొనడంతో ప్రమాదం**

## తరగతులకు తగ్గ సామర్థ్యం ఉండేలా బోధించాలి : డీఈవో



**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూ రు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల కోప్పరావురు, జిల్లా పరిషత్ లీప్ ఉన్నతపాఠశాల నిడ మర్రులను గురువారం తనిఖీచేశారు. ఆయా పాఠశాలలో విద్యా ర్థులు సామర్థ్యాలను పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు మరి యు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా డిఇఓ మాట్లాడుతూ, ఇప్పటి నుండియే విద్యార్థులకు తమ తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఉపాధ్యా యులు బోధించాలని, ఆదిశగా ప్రధానోపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పాఠశాల లోని అందరు విద్యా ర్థులు భుజించే విధంగా తల్లిదండ్రులలో చైతన్యం కలిగించా లన్నారు. మూడురోజులకు మించి పాఠశాలకు గైర్హాజరైన విద్యా ర్థుల వివరాలను సంబంధిత తరగతి ఉపాధ్యాయులు తల్లి దండ్రులకు తెలియజేసి వివరాలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరి యు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు విజన్.. జగన్ పాయిజన్ :ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కు సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ అని, జగన్ విధానం పాయిజన్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక 55వ వార్డు కాకుమానువారితోటలో రెండేళ్ల పాలనపై నమ్మకం-అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా మన ఇంటికి- మన నసీర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, రెండేళ్ల కాలం లో రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగాయని, ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగావకాశాల సృష్టి కొనసాగుతుండగా మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ఎక్కువ స్థాయి లో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి లేకుండా అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధ్వంసకర శక్తులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు నేరుగా వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్, ప్రతి గడపకు చేరుకుని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితులను మార్చేశామన్నారు. డివిజన్ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి దూర ప్రాంతాల వరకు మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమ రంగంలో తల్లికి వందనం, సీఎం రిలీఫ్ ఫండ్, ఉచిత వైద్య శిబిరాలు తదితర పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలంగా నిర్లక్ష్యానికి గురైన పూడికతీత పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పూర్తి చేశామని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే రూ.350 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కేవలం రోడ్లు, డ్రెయిన్లకే పరిమితం కాకుండా పార్కులు, క్రీడాప్రాంగణాల అభివృద్ధికీ చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిని చిట్టిబాబు గోళ్ల ప్రభాకర్, దినేష్, వంగర ఏడుకొండలు, రత్నం, నాని, విజయ్ పాల్, బాబు, శ్రీనివాస్ అల్లాడి రామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎన్.యు తొలి సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల



**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఫిబ్రవరి-2026లో నిర్వహించిన ఎంపీఎడ్ తొలి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లుపరీక్షల నియంత్రణాధికారి ఏ.వెంకటేశ్వర్లు తెలియజేశారు. రీవాల్యు యేషన్కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ఫలితాలు విశ్వ విద్యా లయం అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచి నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్టికెట్ నంబర్తో www.na garjunauniversi-ty.ac.in చూసుకోవచ్చని తెలి యజేశారు.

# అమరావతి GPRA భవన నిర్మాణానికి టెండర్లు

### పెమ్మసాని చొరవతో ప్రాజెక్టుకు వేగంగా ముందడుగు

**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం అత్యాధునిక వసతులతో నిర్మించనున్న జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జిపిఆర్ఏ) గృహ సముదాయానికి టెండర్లు ఆహ్వానించడం ప్రాజెక్టు నిర్మాణంలోకీలకముందడుగుగా నిలిచింది. ఈ ప్రాజెక్టు ఇంత వేగంగా టెండర్ దశకు రావడం వెనుక కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతర చొరవ, కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం, ప్రాజెక్టు పురోగతిపై ఆయన ఎప్పటికప్పుడు చేసిన పర్యవేక్షణ కీలకంగా నిలిచింది. అమరావతి అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై పెమ్మసాని సంబంధిత కేంద్ర శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ, పనులు వేగంగా ముందుకు సాగేలా ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ప్రతి దశలోనూ అవసరమైన సమన్వయాన్ని వేగవంతం చేయడంపై పెమ్మసాని ప్రత్యేక దృష్టి పెట్టారు.

**అమరావతిలో మరో కీలక కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు :**
తుళ్లూరు మండలం ఐనవోలు గ్రామంలో ఈ జిపిఆర్ఏ గృహ సముదాయాన్ని ఈ పీసీ మోడ్ -x విధానంలో నిర్మించనున్నారు. మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,083.14 కోట్లు. నిర్మాణ పనులను మొత్తం 28 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో మూడు నెలలు ప్రణాళిక, డిజైన్‌కు, 25 నెలలు నిర్మాణ పనుల అమలుకు కేటాయించారు.

**11 హై-రైజ్ టవర్లలో 1,504 నివాస యూనిట్లు :**
ఈ ప్రాజెక్టులో మొత్తం 11 ఎత్తైన టవర్లలో 1,504 నివాస




నమూనా చిత్రం

యూనిట్లు నిర్మించనున్నారు.
టైప్-II: 600 యూనిట్లు -3 టవర్లు, ఒక్కో టవర్ జి+24
టైప్-III: 600 యూనిట్లు -3 టవర్లు, ఒక్కో టవర్ జి+24
టైప్-IV: 228 యూనిట్లు 3 టవర్లు, ఒక్కో టవర్ జి+18
టైప్-V: 56 యూనిట్లు 1 టవర్, జి +13
టైప్-VI: 20 యూనిట్లు 1 టవర్, జి +9
నివాస సముదాయానికి కామన్ డబుల్ లెవల్ బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పించనున్నారు.

**ఉద్యోగులకు ఆధునిక వసతులు :**
నివాస భవనాలతో పాటు జి o4 అంతస్తుల అనుబంధ భవనాన్ని నిర్మించనున్నారు. ఇందులో గెస్ట్‌హౌస్, కమ్యూనిటీ హాల్, వంటగది, డైనింగ్ హాల్, దుకాణాలు తదితర సదుపాయాలు ఉంటాయి. అదేవిధంగా సెక్యూరిటీ రూమ్, ఎంట్రన్స్ గేట్ కాంప్లెక్స్, ప్రహరీ గోడ, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లు, డీజీ సెట్ యార్డులు, ఎస్ టి పి ప్లాంట్, ఆర్గానిక్ వేస్ట్ కన్వర్టర్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు.
రూఫ్‌టాప్ సోలార్ పీవీవ్యవస్థ, హైస్పీడ్ ప్యాసింజర్, ఫైర్ మ్యాన్ లిఫ్టులు, విఆర్ఎఫ్/విఆర్‌వి ఎయిర్ కండిషనింగ్, సోలార్‌వాటర్ హీటింగ్, ఆధునిక అగ్నిమాపక వ్యవస్థలు, స్ప్రింక్లర్ సిస్టమ్, ఐపీ ఆధారిత సీసీటీవీ, ఈపిఏబి ఎక్స్ నెట్‌వర్క్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. నీటి సరఫరా, మురుగునీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణతో పాటు ల్యాండ్ స్కేపింగ్, హార్టికల్చర్ వంటి పర్యావరణహిత సదుపాయాలను కూడా అభివృద్ధి చేయనున్నారు.

**గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా :**
ఈ గృహ సముదాయాన్ని గ్రీహ 4-స్టార్ రేటింగ్, ఈఎన్ఎస్ o రేటింగ్ సాధించేలా రూపొందించనున్నారు. సంబంధిత జాతీయ నిర్మాణ, ఇంధన సంరక్షణ, పర్యావరణహిత నిర్మాణ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టును చేపట్టనున్నారు.

**టెండర్ ప్రక్రియ ప్రారంభం :**
సిపిడబ్ల్యుడి ఈ-టెండర్ పోర్టల్ ద్వారా బిడ్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్ల సమర్పణకు చివరి తేదీ ఆగస్టు 28, 2026. అర్హతకలిగిన బిడ్డర్ల కోసం ఆగస్టు12,2026 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్ (కోటి) నిర్మాణ్ భవన్‌లోని సిపిడబ్ల్యుడి కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులకు ఆధునిక గృహ వసతులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా అమరావతిలో ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు మరింత బలమైన మౌలిక వసతులు ఏర్పడనున్నాయి. ఈ ప్రాజెక్టు విషయంలో మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,కేంద్ర శాఖలతో నిరంతరం సమన్వయం చేస్తూ,పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టును వేగంగా టెండర్ దశకు తీసుకురావడంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ కీలకంగా నిలిచింది.

# పెట్టుబడులపై గొడ్డలి పార్టీ దుష్ప్రచారానికి చెక్ : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్రంలో పెట్టుబడులు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్నాయని గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెక్ పెట్టిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేనసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాటాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం గణనీయంగా పెరిగిందని, నారా లోకేష్ కార్యాచరణతో ఏపీ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని తెలిపారు. "రాష్ట్రానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల వివరాలు తెలపాలని వైసీపీ ఎంపీ గురుమూర్తి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్రం ఇచ్చిన సమాధానం కూటమి ప్రభుత్వ విజయాన్ని, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేసింది. 2023-24లో ఆంధ్రప్రదేశ్‌కు 92 మిలియన్ డాలర్లుగా ఉన్న ఎఫ్ డీఐ ఈక్విటీ ఇన్‌ఫ్లో, 2025-26లో ఏకంగా 608.59 మిలియన్ డాలర్లకు పెరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులు రావడం



లేదని చెప్పే గొడ్డలి పార్టీ నేతలకు ఈ గణాంకాలు చెంపపెట్టు. ఇప్పుడు విదేశీ పెట్టుబడులపై కేంద్రం ఇచ్చిన సమాధానం కూడా తప్పంటారా? దానిని కూడా వక్రీక రిస్తారా? వాస్తవాలను వక్రీకరించడం తాడేపల్లి ప్యాలెస్‌కు కొత్తేమీ కాదు" అని ఎద్దేవా చేశారు. డీపీఐఐటీఇన్వెస్ట్ ఆఫ్ పరిధిలోని పెట్టుబడు లను మొత్తం రాష్ట్ర పెట్టుబడులుగా చిత్రీకరించిన వైసీపీ దుష్ప్రచారాని దిగిందన్నారు. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేంద్రంగా అభివృద్ధి చేసిన విధంగానే భవిష్యత్‌లో అమరావతిని ప్రపంచస్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ముందుకు వెళుతుందని తెలిపారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం గాల్లో లెక్కలు కావని చెప్పారు. దేశానికి రూ.100 పెట్టుబడులు వస్తే అందులో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, తమ ప్రభుత్వం రూ.1.49 లక్షల కోట్లు ఖర్చు చేసి గాడిలో పెట్టిందని చెప్పారు. ఇకనైనా వైసీపీ తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

# ఎముకల జన్యుపరమైన వ్యాధిపై యశోదా హాస్పిటల్స్ వైద్యుల విజయం

### స్వదేశీ పరికరాలతో అత్యంత క్లిష్టమైన రీ-విజన్ శస్త్రచికిత్స విజయవంతం యశోదా హాస్పిటల్స్ వైద్యుల విశేష ప్రయోగాత్మక విజయం సాధారణంగా నడుస్తూ విధులకు హాజరవుతున్న బాధితురాలు

**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అరుదైన జన్యుపరమైన ఎముకల వ్యాధితో దశాబ్దాలుగా తీవ్ర నరక యాతన అనుభవిస్తున్న ఒక మహిళకు పూర్తిగా స్వదేశీ (మేడ్ ఇన్ ఇండియా) సాంకేతికతతో రూపొందించిన పరికరాలతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను యశోదా హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు బ్రాడిపేటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం, వాస్కులర్ సర్జన్ డాక్టర్ దేవేందర్ సింగ్ ఈ వైద్య అద్భుతానికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.

**విదేశీ కీళ్ల నుంచి స్వదేశీ సాంకేతికత వైపు..** పత్రికా సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అరుదైన జన్య వ్యాధి కారణంగా కండరాలు క్షీణించి, ఎముకలు తీవ్రంగా బలహీనపడిన సదరు మహిళకు 2010లో విదేశాల నుంచి తెప్పించిన అత్యంత ఖరీదైన కృత్రిమ కీళ్లను అమర్చినట్లు తెలిపారు. అయితే, ఇటీవల సంభవించిన ఒక ప్రమాదంలో ఆ కృత్రిమ కీళ్లు తీవ్రంగా దెబ్బతిని, ఎముకలు విరిగిపోవడంతో




పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా మారిందన్నారు. ఈసారి విదేశీ ఇంప్లాంట్లపై ఆధారపడకుండా, పూర్తిగా మన దేశంలోనే ప్రామాణికంగా తయారు చేసిన స్వదేశీ సాంకేతిక పరికరాలను ఉపయోగించి పునర్నిర్మాణ (రీ-విజన్) శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. ప్రస్తుతం ఆ మహిళ ఎలాంటి కర్ర లేదా ఇతరుల సహాయం లేకుండానే స్వయంగా నడుస్తూ తన దైనందిన విధులకు హాజరవుతుండటం దేశీయ వైద్యరంగంలో ఒక విశేష మైలురాయి అని పేర్కొన్నారు. రక్తనాళాల సమస్యలపై అవగాహన అవసరం: డాక్టర్ దేవేందర్ సింగ్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ దేవేందర్ సింగ్ మాట్లాడుతూ.. ప్రస్తుత జీవనశైలి మార్పుల వల్ల మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడుతున్న వారిలో రక్తనాళాల వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాళ్లకు రక్తప్రసరణ తగ్గినా లేదా ఆటంకం ఏర్పడినా సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే అవయవాలను కోల్పోయే తీవ్ర ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి కాంప్లెక్స్ వాస్కులర్ సమస్యలకు యశోదా హాస్పిటల్స్‌లో 24 గంటల పాటు అత్యాధునిక శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి మార్కెటింగ్ ప్రతినిధులు వీరంకి వెంకటేశ్వరరావు, తిమోతితో పాటు ఇతర హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# వీధి వ్యాపారి నుంచి డాక్టరేట్ వరకు.. చరక కుమార్ అరుదైన విజయం

### గుంటూరు నగర వీధి వ్యాపారుల సామాజిక-ఆర్థిక పరిస్థితులపై పరిశోధనకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ

**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వీధి వ్యాపారిగా జీవనోపాధి కొనసాగిస్తూనే ఉన్నత విద్యపై అంకిత భావంతో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన చరక కుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. "ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నగరంలోని వీధి వ్యాపారుల సామాజిక-ఆర్థిక పరిస్థితులు: ఒక అధ్యయనం" అనే



అం శంపై నిర్వహించిన తన పరిశోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సోషియాలజీ & సోషల్ వర్క్ విభాగానికి చెం దిన ప్రొఫెసర్ ఎం. త్రిమూర్తి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. విశ్వవిద్యాలయ రీసెర్చ్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ చరక కుమార్‌కు పీహెచ్‌డీ మంజూరైనట్లు అధికారికంగా ప్రక టించారు. వీధి వ్యాపారిగా కష్టపడి జీవనోపాధి కొనసాగిస్తూనే విద్యను అభ్యసించి అత్యున్నత విద్యార్హతను సాధించడం ప్రశం సనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ విజయం వీధి వ్యాపా రులు, శ్రమజీవులు మరియు యువతకు, పరిశోధక విద్యార్థుల కు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. యూని వర్సిటీ ప్రొఫెసర్స్,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సె లర్ ప్రొఫెసర్ గంగాధర్ మరియు విద్యార్థులు, అభినందనలు తెలియచేశారు.



**ACHARYA NAGARJUNA UNIVERSITY**
The National Assessment and Accreditation Council (NAAC) Awarded ANU as A+ Grade University

**Prof. P. Sudhakar**
Coordinator, Research & Development Cell

Nagarjunanagar - 522 510
Guntur District
Andhra Pradesh, India

Ref: No. ANU/RC/Ph.D./Social Work/CK/4974/Dec.2025

**NOTIFICATION**

Date:31-07-2026.

It is hereby notified that the Vice-Chancellor on the recommendations of the examiners appointed to adjudicate the Ph.D. thesis entitled **"SOCIO - ECONOMIC CONDITIONS OF STREET VENDORS: A CASE STUDY IN GUNTUR CITY OF ANDHRA PRADESH"** submitted by **CHARAKA KUMAR** Research Scholar under the guidance of **Prof.M. Trimurthi Rao** has ordered that he/she be declared qualified for the **award of the Degree of Doctor of Philosophy (Ph.D.) in the Dept. of Social Work** in the Faculty of **Social Science.**

5/8/26
**COORDINATOR**
Research & Development Cell

To
CHARAKA KUMAR, Research Scholar,
Department of Social Work, A.N.U.
Copies to:
The Adjudicators
Univesity of Kelaniya, Kelaniya - 11600, Sri Lanka.
Bharathiar University, Coimbatore -640 046.
S.K.University, Ananthapruam - 515 003.
Prof.M. Trimurthi Rao, Research Director, Dept. of Social Work, A.N.U.
The Head/Coordinator, Department of Social Work, A.N.U.
The Principal, University College of Arts, Commerce & Law, A.N.U.
The Finance Officer, A.N.U.
The Librarian, Association of Indian Universities, AIU House, 16 Kotla Marg, New Delhi.
The Director, Information and Library Network Centre, An Inter University Centre of University Grants Commission, Infocity, Gandhinagar - 382 007.
The Librarian, University Library, University College, A.N.U.
The Chief Editor, University Newsletter, A.N.U Campus.
The Coordinator, NAAC, A.N.U Campus.
P.A. to Vice-Chancellor and P.A. to Registrar, A.N.U.
The Editors, Andhra Prabha, Andhra Jyothi, Andhra Bhoomi, Sakshi, Eenadu, Vaartha, The Hindu. Indian Express – for favour of publication as NEWS ITEM.

# పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కాలువల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ బ్యూరో (పిఠాపురం/గొల్లప్రోలు), 06 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్టుచివరి భూముల వరకు సాగు నీటిని సమర్థవంతంగా అందించేలా, కాలువ అభివృద్ధి పనులను శర వేగంగా మరియు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జలవనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలు జల వనరులశాఖ అధికారులతో కలిసి పిఠాపురం నియోజకవర్గ పరిధి లోని పలు ప్రాంతా లలో విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటన లో భాగంగా గొల్లప్రోలు కొత్త కలింగలు,బలకట్టు, నల్లకొండ, గాలికొండ ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ అభివృద్ధి పనులను,



రాజా రావు బహాదుర్ చెరువు అభివృద్ధి పనులను, చెరువు మిగులు జలాల నిర్వహణను పరిశీలించారు.అలాగే 12వ షూయి స్ వద్ద జరుగు తున్న అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు తీరును, కాంద్రకోట -పిఠాపురం కాలువ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలోపరిశీలించి అధికారులకు పలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరైతులకు సాగునీటి కొరత తలెత్తకుండా ప్రతిపాదనల ప్రకారం పనులన్నీ నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత లోపించ కుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రియా, ధవలేశ్వరం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఇ) పి. శ్రీనివాస్, గోదావరి డెల్టా చైర్మన్ ఎం సునీల్ కుమార్,జల వనరుల శాఖ ఈ ఈ శేషగిరిరావు, డివిజనల్ ఇంజనీర్లు సంతోష్ కుమార్ రవి కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దళితుల భూ సమస్య ను పరిశీలించిన మాజీ ఎంపీ

**కాకినాడ బ్యూరో, 06 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ వేళంగి గ్రామంలోని దళమ్మ చెరువుగట్టు ప్రాంతంలో తలెత్తిన భూ సమస్యను మాజీ పార్లమెంటు సభ్యులు జి.వి హర్షకుమార్ వేళంగి గ్రామానికి విచ్చేసి, ఆదిఆంధ్ర సైటును వేళంగి మాజీ గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ, గ్రామస్థులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళమ్మ చెరువు గట్టు ప్రాంతంలో సర్వే నెంబరు 313లో గల భూమి మాలలకు చెందిన ఆదిఆంధ్ర భూమి అని, ఈ భూమిలో 2009 లో ఏర్పాటు చేసిన డా.అంబేడ్కర్ విగ్రహాన్ని తానే ఆవిష్కరించడం జరిగిందన్నారు. సర్వే నెంబరు 313లో మెర్ల జయశంకర్ కిషన్ కు ఎటువంటి భూమి లేదని రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు ధృవీకరించినా, మెర్ల జయశంకర్ కిషన్ కు కోర్టు



ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందంటే, ఆయన కోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించి, ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకుని ఉండవచ్చునేమోనన్నారు. జయశంకర్ కిషన్ పొజిషన్లో ఉన్న మాల కులస్తులపై కేసు వేయకుండా, కరప తహసీల్దార్, జిల్లా కలెక్టర్ పై కేసు వేసినప్పుడే మనం అర్థం చేసుకోవచ్చునన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తామని,కాని జయశంకర్ కోర్టు ఆర్డర్ ను సాకుగా చూపి అందులో ఏదైనా చేస్తే అడ్డుకుంటామన్నారు. కోర్టు తీర్పు పై తాముఅప్పీలుచేయడం జరుగుతుందన్నారు. భూమి యొక్క రేటు పెరగడంతో ఈ మధ్య అందరూ ఎస్సీల భూములపై పడుతున్నారన్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ నాయకులు సవిలే రాజేష్, మారెళ్ళ వెంకటరమణ, మాత అప్పారావు,వజ్రపు కామేశ్వరరావు, శేఖర్, సాదే లోహిదాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై యువతకు న్యాయం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు
## యువత, విద్యార్థులతో
## కిక్కిరిసిన దీక్షా శిబిరం
## హోరెత్తిన ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు

**శృంగవరపుకోట, 06 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ జాతీయఅధ్యక్షులు, మాజీముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు శృంగవరపుకోట మాజీ శాశన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న AP Gen-Z WAR కార్యక్రమంలో భాగంగా, డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అవకతవకలకు నిరసనగా ఎస్.కోట దేవిగుడి జంక్షన్లో నాయకులు ఆద్వర్యంలో నిరహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కడుబండి మాట్లాడుతూ,



డీఎస్సీ పరీక్షలు రాసిన వేలాది మంది యువత ఆశలను ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. అర్హత, ప్రతిభ ఆధారంగా జరగాల్సిన ఉపాధ్యాయ నియామకాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అందుకే ఈ సిబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఆగదని, ప్రతి మండలంలో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని కడుబశీడి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి మమ్ములూరి వెంకటలక్ష్మి, మండల పార్టీ అద్యక్షులు మోపాడ కుమార్, నియోజవర్గం యువజన అద్యక్షుడు వాకడ సతీష్, నియోజవర్గం విద్యార్థి విభాగం అద్యక్షుడు దివాదరి శేఖర్, నియోజవర్గం సోషల్ మీడియా విభాగం అద్యక్షుడు యెడ్ల కిషోర్, మాజీ ఫోకే ఒ కల్చురల్డైరెక్టర్ వకడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, నియోజవర్గం పంచాయితీ రాజ్ అద్యక్షుడు కునిరెడ్డి వెంకటరావు, మరియు మండలం లో ఉన్న యువత, విద్యార్థులు, నిరుద్యోగ యువత, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసి లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి మా అజెండా... ఆరోపణలే వారి అజెండా

## డీఎస్సీ వేయలేనివారే నేడు దీక్షలు చేయడం విడ్డూరం : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి "పిల్లి"

**కాకినాడ బ్యూరో రూరల్, 06 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు డీఎస్సీ నోటిఫికేషన్లు సక్రమంగా ఇవ్వలేకపోయిన వారే నేడు డీఎస్సీ పేరుతో దీక్షలు చేయడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని పక్కనబెట్టి రాజకీయ దీక్షల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు.ఇంద్రపాలెంలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన పిల్లి సత్యనారాయణ మూర్తి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అభివృద్ధి మా అజెండా. ఆరోపణలే వారి అజెండా. ప్రజల కోసం పని చేయాల్సిన సమయంలో ఏమీ చేయని వారు ఇప్పుడు దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ నిర్వహించలేని వారే ఇప్పుడు డీఎస్సీ కోసం దీక్షలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు" అనిఘాటుగావ్యాఖ్యానించారు. కూటమి ప్రభు






త్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని, సూపర్-6, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ', యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, సామాజిక భద్రత పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. "విద్య, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం బాధ్య తాయుతంగా పనిచేస్తుంటే, మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం రాజకీయ దివాలాకోరుతనమే. ప్రజలు ఆరోపణలను కాదు.. పనితీరును చూస్తారు. దీక్షలు, నినాదాలతో కాదు.. అభి వృద్ధి, సంక్షేమంతోనే ప్రజలవిశ్వాసం గెలుచుకోవాలి" అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లోకి వెళ్లి వారి కష్టాలు తెలుసుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం దీక్షలు చేయడం వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. డీఎస్సీనియామకాలు, విద్యార్థులసంక్షేమం, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అంశాలపై ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోందని, ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ మాసుమేను మంగ గంగయ్య, క్లస్టర్ కన్వీనర్లు కర్రివెంకటరాజు, సరిదేనాగహరినాథ్, ప్రకాష్, మద్దూరి స్వామి, ఇంద్రపాలెం గ్రామ కమిటీ అధ్యక్షురాలు పిల్లి రమణమ్మ, గుత్తుల రామలింగేశ్వరరావు, పండూరు జయకృష్ణ, పలివెల శ్రీను, కదా ప్రసాద్, మురళి, శ్రీను, స్థానిక కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో వివాదాలకు శాశ్వత పరిష్కారం

## పెదకూరపాడులో ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కార్యక్రమం

**పెదకూరపాడు, 06 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికారసంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వి.విజయకుమార్ రెడ్డి సూచనలతో పల్నాడు జిల్లా పెదకూరపాడులో గురువారం మధ్యవర్తిత్వం (Mediation), రాజీమార్గం మరియు ఉచిత న్యాయ సహాయం అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

**పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని మాట్లాడుతూ,** సివిల్ తగాదాలు, బ్యాంకు రుణాలకు సంబంధించిన వివాదాలు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు వంటి అనేక అంశాలను మధ్యవర్తిత్వం ద్వారా




పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సత్తెనపల్లి కోర్టు పరిధిలోని కక్షిదారులు కోర్టు పనివేళల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సత్తెనపల్లి బస్టాండ్ సమీపంలోని మార్కెట్ యార్డులో ఉన్న కోర్టును సంప్రదించి, మధ్యవర్తిత్వ సేవలను వినియోగించుకుని తమ వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చని, ఉచితన్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ అట్లూరి జ్యోతి పాల్గొని మధ్యవర్తిత్వ విధానం, ఉచిత న్యాయ సేవలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కల్పించాలి.. భూ సమీకరణ చేయాలి




**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సి.ఆర్.డి.ఏ రెండవ విడత భూ సమీకరణలో భాగంగా రైతులకు అవగాహన కల్పించాలని, భూ సమీకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. భూ సమీకరణపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. నోటిఫై చేసిన భూముల సమీకరణ ఆవశ్యమని అందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రికార్డు ప్రకారం భూమి వివరాలు, భౌతికంగా ఉన్న భూమి వివరాలు సరిపోతే సమీకరణ చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ లు ఎ.భార్గవ తేజ, కొల్లా బత్తుల కార్తీక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, సి.ఆర్.డి.ఏ డిప్యూటీ కలెక్టర్ లు, సంబంధిత మండల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మార్పులు?




**అమరావతి, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల విధానంలో కీలక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లను ఇకపై ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని అమలు చేసే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం అమలైతే స్థానిక సంస్థలు మరింత బలోపేతం కావడంతో పాటు అవిశ్వాస తీర్మానాల సమస్యకు కూడా చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. కాగా, ప్రస్తుతం ఎంపీపీలను ఎంపీటీసీలు, జెడ్పీ చైర్మన్లను జెడ్పీటీసీలు ఎన్నుకుంటున్నారు.

**స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై నేడు ఎస్ఈసీ సమీక్ష**

ఏపీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర నేడు (గురువారం) కీలక సమీక్ష నిర్వహించనున్నారు. ఎన్నికల ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు, శాఖల సమన్వయం తదితర అంశాలపై అధికారులతో చర్చించనున్నారు. ఈ సమావేశానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ముఖ్యకార్యదర్శులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్లు హాజరుకానున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై ఈ సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# జర్నలిజంలో ఆరు నెలల డిప్లొమా కోర్సు



**గుంటూరు, 06 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అతితక్కువ ఫీజుతో "జర్నలిజంలో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్.మీడియా అకాడమీ అందిస్తోందని ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టులకోసం ఉద్దేశించినదైనా, జర్నలిజం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంద్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని చెప్పారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును చేయడం ద్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టు మెంటు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ "కోర్సు డైరెక్టర్ గా వ్యవహ రిస్తారన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరి స్తారన్నారు. కోర్సు కాలవ్యవధి 6 నెలలని తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీని యర్ జర్నలిస్టులు క్లాసులు నిర్వహిస్తారన్నారు. ప్రతి రోజు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, 9 నుంచి 10గంటల వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివ ర్సిటీ లు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తులో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి దరఖాస్తును సమర్పించాలని సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తుతో డిగ్రీ సర్టిఫికేట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ. 2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు https://drive.google.com/file/d /1ajW2Oaw5pKw-E9zCG1IVRDMNTsmO_tBK/view?uspRsharing లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520010 చిరునామాకు ఆగస్టు 20వ తేదీ లోగా పంపాలని సూచించారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి క్లాసులు ప్రారంభ మౌతాయన్నారు.

6

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

**ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు**

**నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,**

**ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు**

**క్యా బోల్తీ పబ్లిక్ పేరిట... దేశ వ్యాప్త పర్యటనలు**

**ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం**


**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**



**ముంబై :** కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఆ భారం తగ్గాలని మా పార్టీ కోరుకుంటోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్య అందించాలనుకున్నప్పుడు దానిని వారు భారంగా భావించకూడదు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# యువత ఆందోళనలను అర్థం చేసుకోవాలి

## వారి నిరసనలో న్యాయం ఉందన్న మోహన్ భగవత్




**ముంబై :** జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు సమర్థనీయమైనవేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు అనేవి సంభాషణకు, సమస్యల పరిష్కారానికి దోహదపడే మార్గాలని ఆయన స్పష్టం చేశారు. ముంబైలో నిర్వహించిన ఐఐఎమ్‌యూఎన్ సమావేశంలో మోహన్ భాగవత్ పాల్గొన్నారు. అనంతరం జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. తమ కాలంలో పెద్దల మాటకు ప్రాధాన్యం ఇచ్చేవారమని, అయితే నేటి జెన్-జీ ప్రతి అంశానికి తార్కిక వివరణలు కోరుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం, నిరసనలు తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కులేనని మోహన్ భాగవత్ చెప్పుకొచ్చారు. అయితే నిరసనలు చేపట్టేందుకు ప్రజాస్వామ్యంలో కొన్ని పద్ధతులు, నియమాలు ఉంటాయని యువత గుర్తించాలని సూచించారు. యువత ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుంటూ వారితో నిరంతర సంభాషణ కొనసాగించడం అవసరమని మోహన్ భాగవత్ చెప్పారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా వందకు పైగా నగరాల నుంచి దాదాపు 2 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఇకపోతే స్వలింగ వివాహాలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వలింగ సంపర్కులు కూడా సమాజంలో భాగమేనని.. వారికి గౌరవప్రదంగా కలిసి జీవించే హక్కు ఉండాలని వ్యాఖ్యానించారు. అయితే అలాంటి బంధాన్ని 'వివాహం'గా పిలవకుండా.. కలిసి జీవించేందుకు ప్రత్యేక చట్టపరమైన వ్యవస్థను రూపొందించవచ్చని సూచించారు. . భారతీయ సంప్రదాయంలో వివాహ వ్యవస్థకు ప్రత్యేకమైన స్థానం ఉందని పేర్కొన్నారు. మన సంప్రదాయంలో వివాహం అనేది ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించేందుకు ఏర్పడిన సౌకర్యం మాత్రమే కాదని.. అది కుటుంబ వ్యవస్థకు పునాది అన్నారు. కుటుంబం సమాజానికి మూల యూనిట్ అని.. మంచి పౌరులను తీర్చిదిద్దేది కుటుంబమేనని వివరించారు. సోషల్ మీడియా వినియోగంపై కూడా మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం చట్టాలు తీసుకురావడం వల్ల సమస్యలు పరిష్కారం కావని.. సమాజం తన దృక్పథాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 'సోషల్ మీడియాలో కనిపించే ప్రతి విషయాన్ని నిజమని నమ్మకూడదు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఎఐ) సాయంతో నకిలీ వీడియోలు, తప్పుడు వ్యాఖ్యలు సృష్టించడం సాధ్యమవుతోంది. కాబట్టి అధికారిక వనరుల ద్వారా ధృవీకరించిన తర్వాతే సమాచారాన్ని నమ్మాలి. సోషల్ మీడియా వినియోగంలో ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు.

# తెహల్కా ఎడిటర్‌కు పదేళ్ల జైలు

**లైంగిక దాడి కేసులో శిక్ష ఖరారు చేసిన కోర్టు**

**రెండువారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం**

**తనపై కక్షసాధింపు చేపట్టారన్న తేజ్‌పాల్**



**ముంబై :** తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం మీడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమూ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్, సురేంద్ర గాడ్లింగ్ లాగానే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురయ్యానని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తెహెల్కా చేసిన దర్యాప్తు కథనాల వల్ల కొందరి రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగిందని, అందుకే తనపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు అనంతరం తరుణ్ తేజ్‌పాల్ మీడియాతో మాట్లాడారు. తనపై కొందరు గత 13 ఏళ్లుగా ప్రతీకారంతో రగిలిపోతున్నారని అన్నారు. ఈ కేసులో తనను పదిసార్లు నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసే ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దీనిపై త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, భీమా కోరేగావ్ కేసులో అరెస్టైన సురేంద్ర గాడ్లింగ్ పేర్లను తేజ్‌పాల్ ప్రస్తావించారు. వారిలాగే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, విచారణ సందర్భంగా గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వాదనలు వినిపించారు. బాధితురాలు పలుమార్లు నిరాకరించినప్పటికీ తేజ్‌పాల్ వినలేదని, 'నో అంటే నో' అనే ప్రాథమిక సూత్రాన్నే ఆయన పట్టించుకోలేదని కోర్టుకు వివరించారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు గరిష్ఠ శిక్ష విధించాలని కోరారు. అయితే, తనకిప్పుడు 62 సంవత్సరాలని, తానూ బాధితుడినేనని నమ్ముతున్నానని కోర్టుకు తేజ్‌పాల్ విన్నవించారు. తనకు భార్య ఉందని, శిక్ష విషయంలో దయచేసి కనికరం చూపాలని కోరారు. విచారణ అనంతరం న్యాయస్థానం తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది. తెహెల్కా ఎడిటర్-ఇన్-చీఫ్‌గా తేజ్‌పాల్ ఉన్న సమయంలో బాధితురాలు ఆయన కింద పని చేసిందని, వారి మధ్య అధికార అసమానత స్పష్టంగా ఉందని పేర్కొంది. ఆ వృత్తిపరమైన ఆధిపత్యాన్ని ఆయన దుర్వినియోగం చేశారని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బాధితురాలిపై జరిగిన అత్యాచారం నిజమేనని నిర్ధారించి తీర్పు వెలువరించింది. కాగా, గోవాలో 2013 నవంబర్ 7, 8 తేదీల్లో థింక్‌ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హోటల్ లిఫ్ట్‌లో తేజ్‌పాల్ తనపై రెండు సార్లు అత్యాచారం చేశాడని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత కోర్టు అతనిని దోషిగా తేల్చింది.

# చేనేత ఉత్పత్తులు కొనండి

**నేతన్నలను ప్రోత్సహించండి.. వీడియోలు షేర్ చేయండి**

**ఇన్స్టా వీడియోలో ప్రధాని మోడీ పిలుపు**

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ హస్తకళా దినోత్సవం సందర్భంగా హస్తకళా ఉత్పత్తులు కొనుగోలు చేయాలని, నేత కార్మికులకు మద్దతుగా వీడియోలు పంచుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7న జాతీయ హస్తకళా దినోత్సవాన్ని స్నేహ దినోత్సవం లాగా అదే ఉత్సాహంతో జరుపుకోవాలని ఆయన కోరారు. భారతదేశపు నేత కుటు ంబాలకు మద్దతు ఇవ్వడానికి హస్తకళా ఉత్పత్తులు కొనుగోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని ఆయన పౌరులను కోరారు. ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసిన వీడియోలో దేశంలోని నేత కార్మికులను గౌరవించే అవకాశం ఇదేనని ప్రధానమంత్రి చెప్పారు. చాలా మంది నేత కార్మికులు చిన్న ఇళ్లలో పనిచేస్తూ వివిధ రకాల చేతితో నేసిన వస్త్రాలు తయారు చేస్తారని ఆయన పేర్కొన్నారు. కనీసం ఒక హస్తకళా ఉత్పత్తిని కొనుగోలు జేసి దానిని ప్రదర్శిస్తూ వీడియో తీసి ఆన్లైన్లో పం చుకోవాలని ఆయన ప్రోత్స హించారు. దీని ద్వారా ఇతరులను కూడా ఈ రంగానికి మద్దతు ఇచ్చేలా ప్రేరేపించవచ్చని ఆయన అన్నారు. మన లక్ష్యం ఆత్మనిర్భర భారత్ను నిర్మించడమే. దానికోసం చిన్న చిన్న, పేదకుటుంబాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ప్రధానమంత్రి మోడీ అన్నారు. ప్రజల మద్దతు పెరిగితే భార తీయ నేత కార్మికుల ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపించవచ్చని ఆయన అన్నారు.. ఎదురుగా టేబుల్ మీద వివిధ రంగుల్లో ఉన్న చేనేత కండువాల ముందు నిలబడి ఈ వీడియో సందేశం ఇచ్చారు. అందులో ఒక కండువాని భుజం మీద వేసుకుని మరీ మాట్లాడారు. ప్రధాని మోడితన సందేశంలో జెనీ భాష వాడారని ఆ వీడియో విన్నవారు కామెంట్లు పెట్టారు.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

**రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం.. కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు

**బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

**న్యూఢిల్లీ :** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సహా కొన్ని డిజిటల్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశాన్ని కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007లో సవరణలు చేసే ఈ బిల్లు ద్వారా బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై రుసుములు వసూలు చేసే అవకాశం కల్పించనున్నారు. లోక్‌సభ ఆమోదించిన సవరణ బిల్లు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం నోట్ఙి÷ చేసే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ వసూలు చేయకుండా ఉన్న నిబంధనలో మార్పులు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, మౌలిక సదుపాయాల సంస్థలకు స్థిరమైన ఆదాయ మార్గాన్ని కల్పించడమే ఈ మార్పుల ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది. వినియోగదారులు, చిన్న వ్యాపారులపై పెద్ద భారం పడకుండా చిన్న మొత్తంలో రుసుములు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఈ బిల్లును చర్చ లేకుండానే ఆమోదించారు. ప్రస్తుతం ఐఖఎ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలపై ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే ప్రతిపాదిత చట్ట సవరణలతో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది.

# మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

**ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన**

**న్యూఢిల్లీ:** ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజ్రీవాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.


# అరుణాచల్ ప్రదేశ్‌లో భూప్రకంపనలు

**రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.1గా నమోదు**

**ఇటానగర్ :** అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో మీటర్ల దూరంలో.. 11 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. అయితే ఈ భూకంపానికి ముందు మూడు చిన్న ప్రకంపనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. అవి ఉదయం 3.40 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో 2.8 తీవ్రతతో ఒకటి.. దీని తర్వాత 3.55 గంటలకు 3.2 తీవ్రతతో మరొకటి వచ్చిందని వివరించింది. అలాగే ఉదయం 4.34 గంటలకు 2.8 తీవ్రతో ఇంకొకటి వచ్చిందని తెలిపింది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. రోవైపు ఇదే రాష్ట్రంలోని షి యోమి జిల్లాలో బుధవారం భూకంపం సంభవించింది. ఇది 5.0 తీవ్రతతో వచ్చింది. ఈ జిల్లాకు ఈశాన్యంగా 60 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. ఇక్కడ కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతం భూకంపం జోన్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో తరచూ అత్యధికంగా భూ ప్రకంపనలు జరుగుతున్నాయి.

# టీ20 క్రికెట్‌లో కొత్త రారాజు


## జోస్ బట్లర్ ప్రపంచ రికార్డ్!



ఇంగ్లండ్ విధ్వంసకర బ్యాటర్, కెప్టెన్ జోస్ బట్లర్ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్‌ను అధిగమించి టీ20 పరుగుల రారాజుగా అవతరించాడు. ఇంగ్లండ్‌లో జరుగుతున్న 'ది హండ్రెడ్' లీగ్‌లో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్న బట్లర్, వెల్ష్ ఫైర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో బట్లర్ కేవలం 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 51 పరుగులు చేసి తన జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను టీ20ల్లో మొత్తం 14,833 పరుగుల మార్కును చేరుకున్నాడు. ఇప్పటివరకు 746 మ్యాచ్‌ల్లో 14,803 పరుగులతో పొలార్డ్ అగ్రస్థానంలో ఉండగా, బట్లర్ కేవలం 522 మ్యాచ్‌ల్లోనే ఈ రికార్డును బద్దలుకొట్టడం విశేషం. ఈ జాబితాలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (463 మ్యాచ్‌ల్లో 14,562 పరుగులు) మూడో స్థానంలో ఉన్నాడు. బట్లర్ తన టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 9 సెంచరీలు, 105 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఈ ఘనత సాధించిన అనంతరం బట్లర్ స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశాడు. "టీ20ల్లో అందరికంటే ఎక్కువ పరుగులు చేయడం గొప్ప అనుభూతినిస్తోంది. ఇది గర్వకారణమైన క్షణం. భవిష్యత్తులో ఎవరో ఒకరు ఈ రికార్డును అధిగమిస్తారు. అతడు బహుశా సూర్యవంశీ కావచ్చు" అని సరదాగా వ్యాఖ్యానించాడు. "క్రికెట్ ఎంత వేగంగా మారిపోతుందో చెప్పలేం. కొన్ని నెలల క్రితం ఫామ్ కోసం చాలా ఇబ్బంది పడ్డాను. కానీ, గత కొన్ని వారాలుగా నా కెరీర్‌లోనే అత్యుత్తమంగా బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తోంది. ఫామ్‌ను తిరిగి పొందడానికి ఎంతో కష్టపడ్డాను. పట్టుదలతో మళ్లీ ఇక్కడికి వచ్చాను" అని బట్లర్ చెప్పుకొచ్చాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన వెల్ష్ ఫైర్ జట్టు 100 బంతుల్లో 4 వికెట్లకు 155 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్, టిమ్ సీఫెర్ట్ (62 నాటౌట్), బట్లర్ (51 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఆ సమయంలో అమ్మాయిలతో జాగ్రత్త వైభవ్

### కాంబ్లీ, పృథ్వీ షాలలా అవ్వకూడదు: భారత మాజీ క్రికెటర్



కేవలం 15 ఏళ్లకే జాతీయ జట్టులో చోటు సంపాదించి, దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు వైభవ్ సూర్యవంశీ. అద్భుతమైన ప్రతిభతో అతి పిన్న వయసులోనే అసాధారణ విజయాలు సాధిస్తున్న ఈ యువ కెరటంపై ప్రశంసలతో పాటు, అతడి భవిష్యత్తుపై ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప ఈ యువ ఆటగాడిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై కీలక వ్యాఖ్యలు చేశాడు.

2026 ఐపీఎల్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ, ఆ తర్వాత భారత జట్టులోకి అడుగుపెట్టాడు. పురుషుల క్రికెట్‌లో అత్యంత పిన్న వయసులో అరంగేట్రం చేసిన భారత ఆటగాడిగా సచిన్ పేరిట ఉన్న రికార్డును సూర్యవంశీ తిరగరాశాడు. ఇటీవలి జింబాబ్వే పర్యటనలో తన నాలుగో మ్యాచ్‌లోనే తొలి అంతర్జాతీయ అర్ధశతకం నమోదు చేసి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ వేగవంతమైన ఎదుగుదలపై రాబిన్ ఊతప్ప ఒక యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. "వైట్ బాల్ క్రికెట్‌లో సచిన్ కంటే పెద్ద ప్రభావం చూపగల సామర్థ్యం అతడికి ఉంది. కానీ, అతడిని ఎలా ముందుకు నడిపిస్తామన్నదే ముఖ్యం. గతంలో ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు భారత క్రికెట్‌లోకి వచ్చారు. వినోద్ కాంబ్లీ, పృథ్వీ షా లాంటి వాళ్లను చూశాం. 17-18 ఏళ్ల వయసులో వారు ఏమవుతారని అందరూ అంచనాలు వేశారు. కానీ, అకస్మాత్తుగా వారు దారి తప్పారు" అని గుర్తుచేశాడు.

"వైభవ్‌కు ఇదే మొదటి పరీక్ష. ఇప్పుడు అతడికి 15 ఏళ్లు. మరో ఐదేళ్ల పాటు అంటే 20 ఏళ్లు వచ్చే వరకు ఆటపైనే పూర్తి ఏకాగ్రతతో ఉండగలడా? అతడిని చూసుకోవడానికి చాలా మంది ఉన్నారు. కానీ, అతను ఆటపైనే దృష్టి పెట్టాలి. అతను అన్ని రకాల ప్రకటనలు, డీల్స్‌ను తిరస్కరించడం అభినందనీయం. 18 ఏళ్లు వచ్చాక అతడిని ఓ పురుషుడిగా చూడటం మొదలుపెడతారు. అమ్మాయిల నుంచి వచ్చే అటెన్షన్ కూడా పెరగొచ్చు. అది ఆటగాళ్లను దారి మళ్లించగలదు" అని ఊతప్ప హెచ్చరించాడు.

అంతేకాకుండా వైభవ్‌ను ప్రస్తుతానికి సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం ఉత్తమమని ఊతప్ప సూచించాడు. "ఈ కుర్రాడు క్రికెట్ కోసమే పుట్టాడు. విరాట్ కోహ్లీ విషయంలోనూ మనకు అలాగే అనిపించింది. అతడిని ఆ బబుల్‌లోనే బతకనివ్వండి" అని చెప్పుకొచ్చాడు. కాగా, సెప్టెంబర్ 19న ప్రారంభమయ్యే ఆసియా క్రీడల్లో వైభవ్ సూర్యవంశీ తదుపరి మ్యాచ్ ఆడనున్నాడు.

# ధోనీ గది ఎప్పుడూ తెరిచే ఉంటుంది..

### కానీ ఒక కండిషన్: ఆసక్తికర విషయాలు చెప్పిన రహానే




టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చాలా ప్రశాంతమైన, సాధారణ వ్యక్తి అని, సహచర ఆటగాళ్ల కోసం అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని సీనియర్ క్రికెటర్ అజింక్యా రహానే అన్నాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రహానే, ధోనీతో తనకున్న అనుబంధాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నాడు. రహానే మాట్లాడుతూ.. "ధోనీ చాలా కూల్, అందరిలాగే ఓ సాధారణ మనిషి. అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. చాలాసార్లు మేం 10 నుంచి 15 మంది, కొన్నిసార్లు జట్టు మొత్తం ఆయన గదిలోనే ఉండేవాళ్లం. అయితే, అతని గది తలుపు మూసి ఉంటే మాత్రం ఎవరూ లోపలికి వెళ్లే సాహసం చేసేవారు కాదు" అని గుర్తుచేసుకున్నాడు. రహానే తన అంతర్జాతీయ అరంగేట్రం (టెస్టు, వన్డే, టీ20) ధోనీ కెప్టెన్సీలోనే చేయడం, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున కూడా కలిసి ఆడటం గమనార్హం. ఇదే సందర్భంగా తాను సిరీస్‌ల సమయంలో మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండేవాడినని రహానే వెల్లడించాడు. "సిరీస్ జరుగుతున్నప్పుడు నేను అన్ని సోషల్ మీడియా యాప్‌లను డిలీట్ చేస్తాను. 2017లో ఐపీఎల్‌లో కలిసి ఆడినప్పుడు ఇంగ్లండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ ఈ సలహా ఇచ్చాడు. అప్పటినుంచి దీన్ని పాటిస్తున్నా" అని చెప్పాడు. గదిలో ఉన్నప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ఏదైనా చూడటం, పుస్తకాలు చదవడం, కుటుంబంతో మాట్లాడటం వంటివి చేయడం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉండేవాడినని రహానే వివరించాడు.

### మ్యాచ్ జరుగుతుండగా పిడుగుపాటుకు

# ఫుట్‌బాల్ ఆటగాడి మృతి



థాయ్‌లాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతుండగా పిడుగుపడటంతో 24 ఏళ్ల సోఫ్వాన్ అవే అనే యువ ఆటగాడు ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం దక్షిణ థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో మరో 12 మంది ఆటగాళ్లు కూడా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిర్వాహకులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. గోలోక్ ఎఫ్ఏ కప్ అనే స్థానిక టోర్నమెంట్‌లో భాగంగా సోఫ్వాన్ అవే ఆడుతున్న శామ్‌కోల్ట్స్ జట్టు, అబూ ఎక్స్ నాంగ్ సిరిన్ జట్టు మధ్య మ్యాచ్ జరుగుతోంది. వర్షం పడుతున్నా ఆట కొనసాగుతుండగా, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మైదానంలో పిడుగుపడింది. పిడుగుపాటుకు సోఫ్వాన్ నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే సహచర ఆటగాళ్లు, సిబ్బంది అతని వద్దకు పరుగెత్తారు. కానీ, అప్పటికే అతను కదలిక లేకుండా పడి ఉన్నాడు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ చీఫ్ థున్ సిరిఖుంత్ మాట్లాడుతూ.. "సంఘటనా స్థలంలో అత్యవసర వైద్య బృందాలు అతడిని కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నించాయి. కానీ, తీవ్రమైన గాయాల కారణంగా సోఫ్వాన్ ప్రాణాలు నిలవలేదు" అని తెలిపారు. మలేషియాకు చెందిన 'బెర్నామా' న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని రిపోర్ట్ చేసింది. థాయ్‌లాండ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కూడా సోఫ్వాన్ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. "ఈ విషాద సమయంలో అతని కుటుంబానికి, క్లబ్‌కు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత, ప్రతికూల వాతావరణంలో మ్యాచ్ నిర్వహించడంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. "తుపాను వాతావరణంలో మ్యాచ్‌లను ఆపడం తప్పనిసరి చేయాలి" అని ఒకరు కామెంట్ చేయగా, "నిర్వాహకులదే బాధ్యత, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి" అని మరొకరు అభిప్రాయపడ్డారు. 'ది ఇండిపెండెంట్' కథనం ప్రకారం.. థాయ్‌లాండ్‌లో పిడుగుపాటు మరణాలు సాధారణమే. వ్యాధుల నియంత్రణ విభాగం డేటా ప్రకారం 2020 నుంచి 2024 మధ్య దేశవ్యాప్తంగా 283 మంది పిడుగుపాటుకు గురయ్యారని, వారిలో చాలామంది అక్కడికక్కడే మరణించారని ఆ కథనం పేర్కొంది.

### భారత మహిళల దక్షిణాఫ్రికా

# పర్యటనలో మార్పులు..

### కొత్తగా టీ20 సిరీస్ ఖరారు




భారత మహిళల క్రికెట్ జట్టు డిసెంబర్ 2026లో చేపట్టనున్న దక్షిణాఫ్రికా పర్యటనకు సంబంధించి కీలకమైన మార్పు చోటుచేసుకుంది. ముందుగా ఖరారైన షెడ్యూల్‌కు అదనంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడించినట్లు క్రికెట్ సౌతాఫ్రికా (సీఎస్ఏ) అధికారికంగా ప్రకటించింది. 2027 ఫిబ్రవరిలో శ్రీలంక వేదికగా జరగనున్న తొలి ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ టీ20 సిరీస్‌ను చేర్చినట్లు సీఎస్ఏ స్పష్టం చేసింది. ఈ పర్యటన డిసెంబర్ 9 నుంచి 30 వరకు జరగనుంది. ఈ మార్పుతో, పర్యటన చివర్లో టీ20 సిరీస్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 26న బెనోనిలోని విల్లోమూర్ పార్క్‌లో పండుగ వాతావరణంలో 'బాక్సింగ్ డే' టీ20 మ్యాచ్ జరగనుంది. మిగిలిన రెండు టీ20 మ్యాచ్‌లు డిసెంబర్ 29, 30 తేదీలలో పోచెఫ్‌స్ట్రూమ్‌లోని ఎన్‌డబ్ల్యూసీ ఓవల్‌లో జరుగుతాయి. ఈ పర్యటన తొలుత డిసెంబర్ 9 నుంచి 12 వరకు గెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో ఏకైక టెస్టు మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ టెస్టు అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ వన్డేలు ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (×ఔజ)లో భాగం. డిసెంబర్ 16 నుంచి 22 వరకు పార్ల్, కేప్ టౌన్, బ్లూమ్‌ఫోంటెయిన్ నగరాలు ఈ వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయి. ఈ సవరించిన షెడ్యూల్‌పై క్రికెట్ సౌతాఫ్రికా సీఈఓ ఫోలెట్సీ మొసెకీ హర్షం వ్యక్తం చేశారు. "భారత పర్యటనకు టీ20 సిరీస్‌ను జోడించడం సంతోషంగా ఉంది. పండుగ సీజన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లు, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి మా ప్రోటీస్ మహిళల జట్టు సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ క్రికెట్‌లో భారత్ అత్యంత బలమైన జట్లలో ఒకటి. అలాంటి జట్టుతో మూడు ఫార్మాట్లలో తలపడటం మాకు విలువైన అనుభవాన్ని ఇస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో టీ20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికాలో ఐదు టీ20ల సిరీస్‌లో పాల్గొంది. అయితే, ఆ సిరీస్‌ను 1-4 తేడాతో కోల్పోయింది. ఇప్పుడు ఈ కొత్త సిరీస్‌తో ఆ ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం భారత జట్టుకు లభించింది.

### సవరించిన పూర్తి షెడ్యూల్:

ఏకైక టెస్టు: డిసెంబర్ 9 - 12: గెబెర్హా (స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు)

వన్డే సిరీస్:
1వ వన్డే: డిసెంబర్ 16, పార్ల్ (ఉదయం 10 గంటలకు)
2వ వన్డే: డిసెంబర్ 19, కేప్ టౌన్ (మధ్యాహ్నం 2 గంటలకు)
3వ వన్డే: డిసెంబర్ 22, బ్లూమ్‌ఫోంటెయిన్ (మధ్యాహ్నం 2 గంటలకు)

టీ20 సిరీస్:
1వ టీ20: డిసెంబర్ 26, బెనోని (సాయంత్రం 6 గంటలకు)
2వ టీ20: డిసెంబర్ 29, పోచెఫ్‌స్ట్రూమ్ (సాయంత్రం 6 గంటలకు)
3వ టీ20: డిసెంబర్ 30, పోచెఫ్‌స్ట్రూమ్ (సాయంత్రం 6 గంటలకు)




# ఊర మాస్ ది ప్యారడైజ్

నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ ‘ది ప్యారడైజ్’. ‘దసరా’ వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని ‘జడల్’ అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. “ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?” అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. “ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలి... థూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.

# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళు గా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది.ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు పూర్ణచంద్ర తేజస్వి సంగీతాన్ని అందించారు.






# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.




# చకచకా రాకా మూవీ షూటింగ్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ప్‌-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342